Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

RIGHT TO INFORMATION

# ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 1] AMARAVATI, FRIDAY, 1st FEBRUARY, 2019.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 1st February, 2019.

## L. A. BILL No. 1 of 2019

**A BILL FURTHER TO AMEND DAMODARAM SANJIVAYYA NATIONAL LAW UNIVERSITY ACT, 2008.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty-ninth Year of the Republic of India, as follows:-

1. (1) This Act may be called Damodaram Sanjivayya National Law University (Amendment) Act, 2019. *Short title and commencement.*

(2) It shall come into force on such date as the State Government may, by notification, appoint.

2. In Damodaram Sanjivayya National Law University Act, 2008 (hereinafter referred to as the principal Act), in section 8,- *Amendment of section 8. Act No. 32 of 2008.*

(i) In the marginal heading, before the words, "Chancellor of the University." the words, "Visitor and" shall be inserted.

(ii) The existing sub-section (1) shall be renumbered as Sub-section (2).

(iii) Before, the sub-section (2), as so renumbered, the following sub-section shall be inserted, namely,-

"(1),(i) The Chief Justice of the Supreme Court of India, or his nominee from among the sitting judges of the Supreme Court of India shall be the Visitor of the University.

(ii) The Visitor shall have the right to call for the report on any matter pertaining to the affairs of the University and suggest recommendations to the General Council of the University.".

Amendment of section 35.

**3.** In the Principal Act, in section 35, for sub-section (4), the following shall be substituted, namely,-

"(4) The accounts of the University shall be audited by the Accountant General, Andhra Pradesh or any other auditor appointed by him.".

Amendment of section 43.

4. In the Principal Act, in section 43, in clause (iii), after the expression "Non Resident Indians.", the expression "/Non Resident Indians sponsored." shall be added.

## STATEMENT OF OBJECTS AND REASONS

Damodaram Sanjivayya National Law University was established under the provisions of the Damodaram Sanjivayya National Law University Act, 2008(Act. No.32 of 2008) at Visakhapatnam in the year 2008 with the objectives of imparting quality legal education on par with National Law Universities in the country.

The General Council of the said University in the resolution dt.27.01.2018, considered that,-

Most of the National Law Universities have the Hon'ble Chief Justice of India or his nominee as visitor of the University and there is no such provision in the said act and proposed that the Chief Justice of the Supreme Court of India or his nominee from among the sitting Judges of the Supreme Court of India shall be the visitor of the University and he shall have the right to call for the report on any matter pertains to the affairs of the University and suggest recommendations to the General Council of the University.

The General Council further considered that Damodaram Sanjivayya National Law University admitted candidates under NRI Sponsored category till 2015-16 and the said Act was amended in Act 2016 (Act No.14 of 2016), according which that out of the total sanctioned seats, 50% of the seats shall be filled as per the Presidential Order, 1974, 40% shall be allotted to All India basis and the remaining 10% are allotted to Foreign Citizens and Non-Resident Indians. During the past two years, the Foreign Citizens/NRI category seats are not filled up as there were no applicants. Therefore, they have proposed to include NRI sponsored category along with Foreign Citizens/Non Resident Indians by amending section 43 of Damodaram Sanjivayya National Law University Act, 2008.

Further, as per the instructions of the Hon'ble Chief Justice of the High Court of Judicature at Hyderabad it is proposed to amend section 35(4) of the said Act to make provision for audit of accounts of the University by the Accountant General since an amount of Rs.35.00 Crores provided as Grant-in-Aid annually to the university by the Government and proper utilization of the said funds are needed.

To achieve the above objects, it has been decided to amend Damodaram Sanjivayya National Law University Act, 2008 suitably.

The Bill seeks to give effect to above decisions.

**KOLLU RAVINDRA,**
MINISTER FOR LAW& JUSTICE,
SKILL DEVELOPMENT,YOUTH,
SPORTS,UNEMPLOYMENT BENEFITS,
NRI,EMPOWERMENT AND RELATIONS.

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clauses 1 (2) of the Bill authorizes the Government to issue notification in respect of the matters specified therein and generally to carryout the purposes of the Act.

As such the notification issued, which is intended to cover matters mostly of procedural in nature is to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**KOLLU RAVINDRA,**
MINISTER FOR LAW& JUSTICE,
SKILL DEVELOPMENT,YOUTH,
SPORTS,UNEMPLOYMENT BENEFITS,
NRI,EMPOWERMENT AND RELATIONS.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

Damodaram Sanjivayya National Law University (Amendment) Bill, 2019 after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**KOLLU RAVINDRA,**
MINISTER FOR LAW& JUSTICE,
SKILL DEVELOPMENT,YOUTH,
SPORTS,UNEMPLOYMENT BENEFITS,
NRI,EMPOWERMENT AND RELATIONS.

**M. VIJAYA RAJU,**
Secretary to State Legislature (I/c).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో
2019, ఫిబ్రవరి 1వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2019లోని 1వ శాసనసభ బిల్లు

**దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయ చట్టము, 2008ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజా రాజ్యపు డెబ్బయవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయ (సవరణ) చట్టము, 2019 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, రాష్ట్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయబడునట్టి తేదీన అమలులోనికి రావలెను.

8వ పరిచ్ఛేదమునకు సవరణ.

2008లో 32వ చట్టము.

2. (ఇందు ఇక మీదట ప్రధాన చట్టమని పేర్కొనబడు) దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయ చట్టము, 2008లోని 8వ పరిచ్ఛేదములో,-

(i) మార్జినల్ శీర్షికలో "విశ్వవిద్యాలయ ఛాన్సలరు" అను పదములకు ముందు "విజిటరు మరియు" అను పదములను చొప్పించవలెను.

(ii) ప్రస్తుతమున్న ఉప-పరిచ్ఛేదము (1)ను ఉప-పరిచ్ఛేదము (2)గా తిరిగి అంకె వేయవలెను.

(iii) ఆ ప్రకారముగా తిరిగి అంకె వేయబడిన ఉప-పరిచ్ఛేదము (2)కు ముందు ఈ క్రింది ఉప-పరిచ్ఛేదమును చొప్పించవలెను, అదేదనగా,-

"(1) (i) భారత సర్వోన్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తి లేదా భారత సర్వోన్నత న్యాయస్థాన ప్రస్తుత న్యాయమూర్తుల నుండి అతని నామనిర్దేశితుడు విశ్వవిద్యాలయ విజిటరుగా ఉండవలెను.

(ii) విజిటరు, విశ్వవిద్యాలయ వ్యవహారములకు సంబంధించిన ఏదేని విషయముపై నివేదికను తెప్పించుకొను హక్కు కలిగిఉండి విశ్వవిద్యాలయ సాధారణ కౌన్సిలుకు సిఫారసులను సూచించవలెను.".

35వ పరిచ్ఛేదమునకు సవరణ.

3. ప్రధాన చట్టములోని 35వ పరిచ్ఛేదములో ఉప-పరిచ్ఛేదము (4)కు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను.

"(4) విశ్వవిద్యాలయ అకౌంట్లు, ఆంధ్రప్రదేశ్ అకౌంటెంట్ జనరల్ లేదా అతనిచే నియమించబడిన ఎవరేని ఇతర ఆడిటరుచే ఆడిటు చేయబడవలెను.".

43వ పరిచ్ఛేదమునకు సవరణ.

4. ప్రధాన చట్టపు 43వ పరిచ్ఛేదములోని ఖండము (iii)లో "ప్రవాస భారతీయులు" అను పదబంధము తరువాత "/స్పాన్సరు చేయబడిన ప్రవాస భారతీయులు" అను పదబంధమును చేర్చవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

దేశంలోని జాతీయ న్యాయ విశ్వవిద్యాలయములతో సమానముగా నాణ్యమైన న్యాయ విద్యను గరపు ఉద్దేశములతో, దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయ చట్టము, 2008 (2008లో 32వ చట్టము)లోని నిబంధనల క్రింద 2008 సంవత్సరములో విశాఖపట్టణం వద్ద దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయమును స్థాపించడం జరిగింది.

27-01-2018 తేదీ గల తీర్మానంలో సదరు విశ్వవిద్యాలయ సాధారణ కౌన్సిలు ఈ క్రింది విధముగా భావించినది,-

అత్యధిక జాతీయ న్యాయ విశ్వవిద్యాలయములు గౌరవ భారత ప్రధాన న్యాయమూర్తిని లేదా అతని నామనిర్దేశితుని విశ్వవిద్యాలయ విజిటరుగా కలిగి ఉన్నాయి మరియు సదరు చట్టములో అట్టి నిబంధన ఏదీ లేదు మరియు భారత సర్వోన్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తి లేదా భారత సర్వోన్నత న్యాయస్థాన ప్రస్తుత న్యాయమూర్తుల నుండి అతని నామనిర్దేశితుడు విశ్వవిద్యాలయ విజిటరుగా ఉండవలెననీ మరియు అతను విశ్వవిద్యాలయ వ్యవహారములకు సంబంధించిన ఏదేని విషయముపై నివేదికను తెప్పించుకొను హక్కును కలిగి ఉండవలెననీ మరియు విశ్వవిద్యాలయ సాధారణ కౌన్సిలుకు సిఫారసులను సూచించవలెననీ ప్రతిపాదించినది.

అంతేకాకుండా, దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయము, 2015-16 వరకు ఎన్ఆర్ఐ స్పాన్సర్డ్ కేటగిరీ క్రింద అభ్యర్థులను చేర్చుకొన్నదనీ మరియు సదరు చట్టము, 2016 (2016లో 14వ చట్టము)లో సవరించబడినదనీ మరియు దాని ప్రకారంగా మొత్తం మంజూరైన సీట్లలో 50% సీట్లు 1974 రాష్ట్రపతి ఉత్తరువు ప్రకారం భర్తీ చేయబడవలెననీ, 40% అఖిల భారత ప్రాతిపదికన కేటాయించబడవలెననీ మరియు మిగిలిన 10% విదేశీ పౌరులకు మరియు ప్రవాస భారతీయులకు కేటాయించడమవుతుందని సాధారణ కౌన్సిలు భావించింది. గడచిన రెండు సంవత్సరాలలో, దరఖాస్తుదారులు లేనందున విదేశీ పౌరులు/ ఎన్ఆర్ఐ కేటగిరీ సీట్లు భర్తీకాలేదు. అందుచేత, దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయ చట్టము, 2008లోని 43వ పరిచ్ఛేదమును సవరించుట ద్వారా విదేశీ పౌరులు ప్రవాస భారతీయులతో సహా ఎన్ఆర్ఐ స్పాన్సర్డ్ కేటగిరీని చేర్చాలని వారు ప్రతిపాదించారు.

ఇంకనూ, హైదరాబాదులోని ఉన్నత న్యాయస్థాన గౌరవ ప్రధాన న్యాయమూర్తి ఆదేశముల ప్రకారం, ప్రభుత్వముచే విశ్వవిద్యాలయమునకు సాలీనా రూ. 35.00 కోట్ల మొత్తాన్ని సహాయ గ్రాంటుగా కేటాయించినందున మరియు సదరు నిధులను సక్రమంగా వినియోగించవలసిన అవసరంఉన్నందున, అకౌంటెంటు జనరలు ఆడిటుచేయుట కొరకు నిబంధన చేయుటకై సదరు చట్టములోని 35(4) పరిచ్ఛేదమును సవరించాలని ప్రతిపాదించడమైనది.

పై లక్ష్యాలను సాధించడానికై దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయ చట్టము, 2008ను తగు విధముగా సవరించాలని నిర్ణయించడం జరిగింది.

పై నిర్ణయాలను అమలుచేయుటకై ఈ బిల్లు ఉద్దేశిస్తున్నది.

కొల్లు రవీంద్ర,
న్యాయ మరియు న్యాయపాలన,
నైపుణ్యాభివృద్ధి, యువజన, క్రీడలు, నిరుద్యోగభృతి,
ఎన్ఆర్ఐ సాధికారిత మరియు సంబంధాల శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండములు 1(2) వాటిలో నిర్దిష్టపరచిన విషయాలకు సంబంధించి మరియు సాధారణముగా ఈ చట్టపు ప్రయోజనాలను నెరవేర్చుటకు అధిసూచన జారీ చేయడానికై ప్రభుత్వమునకు ప్రాధికార మిచ్చుచున్నది.

ఇది చాలావరకు ప్రక్రియా పరమైన స్వభావముగల విషయములకై ఉద్దేశించినట్టి అట్లు జారీ చేయబడిన అధిసూచన రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను. మరియు అది శాసనమండలిచేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణానికి సంబంధించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినవి.

కొల్లు రవీంద్ర,
న్యాయ మరియు న్యాయపాలన,
నైపుణ్యాభివృద్ధి, యువజన, క్రీడలు, నిరుద్యోగభృతి,
ఎన్ఆర్ఐ సాధికారిత మరియు సంబంధాల శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయ (సవరణ) బిల్లు, 2019ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

**కొల్లు రవీంద్ర,**
న్యాయ మరియు న్యాయపాలన,
నైపుణ్యాభివృద్ధి, యువజన, క్రీడలు, నిరుద్యోగభృతి,
ఎన్ఆర్ఐ సాధికారిత మరియు సంబంధాల శాఖ మంత్రి.

**ఎం. విజయ రాజు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి).

----- X -----

Printed by the Commissioner of Printing, at A.P. Legislative Assembly Printing Press, Amaravati.